త్తుగా అమెరికా వెళ్లిపోతూ అమ్మేయడంతో నా చేతికి వచ్చింది. విల్లా కొనడం కన్నా ఈ అలంకరణకే చాలా డబ్బు అయ్యింది. ఇద్దరి జీతాల మీదా లోన్ కాబట్టి, నాలుగు వందల గజాల విల్లాను కొనగలిగాను'' ఆనందంగా కలియచూస్తూ అన్నాడు జితేంద్ర.

ఆ విల్లాను చూసి తెగ మురిసిపోతూ.. వైశాలి ఉత్సాహంతో ఉరకలు వేస్తూ కొడుకుతో ముందుకు నడిచింది.

''అమ్మా! ఇది మా బెడ్‌రూమ్. ఇది మా జిమ్. ఇది నీ మనవడి రాకీ గది. ఇది కిచెన్. ఇది గెస్ట్ రూమ్. పైన రెండో అంతస్తులో హోం థియేటర్!''.. తల్లిదండ్రులకు ఒక్కొక్కటీ గొప్పగా చూపిస్తూ.. చెప్పుకొంటూ వెళ్లిపోతున్నాడు జితేంద్ర.

''మరి ఇన్ని విశాలమైన గదులలో మా గది ఏదిరా!?''.. క్రమక్రమంగా ఆరిపోతున్న చిరునవ్వును పెదాల మీదికి బలవంతంగా తెచ్చుకుంటూ కష్టంగానే అడిగింది వైశాలి.

''ఇందాక చెప్పాను కదా! ఆ పక్కన ఉన్నదే! అదే.. గెస్ట్ రూమ్. అది మీకే!''.

''అదేం మాటరా!? అంటే.. మేం అతిథుల మంత్రా!?'' దెబ్బతిన్నట్టుగా చూస్తూ అన్నది.

''ఎప్పుడైనా మా ఇంటికి వచ్చినప్పుడు ఈ రూమ్ మీదే! ఇది మీరే వాడుకోవచ్చు. అమ్మా! మా సామాన్లు ఏవీ కూడా ఆ గదిలో అసలు పెట్టుకోం!'' తల్లి భుజం మీద చేయి వేస్తూ అన్నాడు జితేంద్ర.

వైశాలి ఏదో అనబోతుంటే..

''అంతే జీతూ! కానీ, మా అమ్మవాళ్లు వచ్చినప్పుడు.. వాళ్లు కూడా ఇదే గెస్ట్‌రూమ్‌ను వాడుకుంటారుగా!''.. జితేంద్ర మాటలను సవరిస్తూ అన్నది.. పక్కనున్న కోడలు ద్విజ.

వైశాలి ఇక వంచిన తల పైకి ఎత్తలేదు. అందరి మాటలు వింటూ ఉన్న రంగనాథ.. భార్య భుజం చుట్టూ చేయి వేసి ముందుకు నడిచాడు.

జితేంద్ర విల్లా గృహప్రవేశం పూర్తి చేసేసి రంగనాథ, వైశాలి తమ ఇంటికి తిరుగు ప్రయాణమయ్యారు.

* * *

''ఏవండీ! జితేంద్ర పుట్టినప్పటినుంచి మనం ఇప్పటికి ఎన్ని ఇళ్లు మారాం. ప్రతిసారీ కొత్త ఇల్లు కట్టడం పూర్తవ్వగానే, జీతుని తీసుకెళ్లి అందంగా అలంకరించిన వాడి గదిని గొప్పగా చూపిస్తూ.. వాడితోపాటు మనం కూడా తెగ మురిసిపోయేవాళ్లం. సింగిల్ బెడ్‌రూమ్‌లో ఉన్నప్పుడు, మనం హాల్‌లో సర్దుకొని పడుకుంటూ.. ఉన్న ఒక్క గదినీ వాడి చదువు కోసమని ప్రత్యేకంగా కేటా




**'నమస్తే తెలంగాణ, ముల్కనూరు ప్రజాగ్రంథాలయం' సంయుక్తంగా నిర్వహించిన 'కథల పోటీ-2022'లో ప్రత్యేక బహుమతి పొందిన కథ.**